TGTEL/26/A5513

# వార్త దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 58 | 08 మంగళవారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

## ఏపీలో పదో తరగతి అర్హతతో 913 ఉద్యోగాలు

- ఈ నెలాఖరులోగా నియామకాలు పూర్తి
- చేయాలని ఆదేశం
- ఇప్పటికే 1,294 పోస్టులను భర్తీ చేసినట్టు మంత్రి వెల్లడి
- అర్హత: 10వ తరగతి, 25-45 ఏళ్ల వయసు, స్థానిక మహిళలు

# తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

- కొడంగల్‌లో 81 వేల ఓట్లు అనామలీస్ జాబితాలో ఉన్నాయని వెల్లడి
- బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా ఉందని ఆరోపణ
- 2029లో మోదీ ఓటమికి పునాది అన్న సీఎం
- పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర జరుగుతోందని ఆరోపణ
- లౌకిక శక్తులు ఏకం కావాలని రేవంత్ పిలుపు



తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవు తోందని అన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలే పారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ స్పందించడం లేదని మండిపడ్డారు. ...మిగతా 2 లో...



## మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం

- స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు
- వీడియో ఫుటేజ్‌లను పరిశీలించిన రేవంత్ రెడ్డి
- తాతా మధును బర్తరఫ్ చేయాలన్న కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు

అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీయడం, ఇదే సమయంలో స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల దరిమిలా తెలంగాణ రాజకీయం ఒక్క సారిగా వేడెక్కింది.

...మిగతా 2 లో...

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

### కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్

- తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం
- ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి చైర్మన్ ను కోరిన వైనం
- స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర ఆరోపణలు



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసన మండలి చైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభలో సోమ వారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సభాపతి స్థానానికి ఎంతో గౌరవం ఉందన్నారు. స్పీకర్‌ను గౌరవించడం చట్టసభల కనీస సంప్రదాయమని చెప్పారు. సభాపతిపై అభ్యం తరకర మైన భాషను ఉపయోగిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇది స్పీకర్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదని, సభలోని ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానమని అన్నారు. ...మిగతా 2 లో...

## ఇది దుశ్శాసన సభ...

### మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా?: కేటీఆర్

- శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళితే ఉక్కుపాదం మోపారన్న కేటీఆర్
- తాము ఎలాంటి అన్‌పార్లమెంటరీ భాష మాట్లాడలేదని వెల్లడి
- ఈ దాడి వెనుక రేవంత్ రెడ్డి కుట్ర ఉందని ఆరోపణ



ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్లిన ప్రతిపక్ష సభ్యులపై పోలీసులు అత్యంత కిరాతకంగా వ్యవహరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మ రించి 1000 రోజులుగా పాలన సాగిస్తోందని, దీనిపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తే తమపై ఉక్కుపాదం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ...మిగతా 2 లో...


## తాతా మధును బర్తరఫ్ చేయాలి

- స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు
- కేసీఆర్ క్షమాపణ చెప్పాలి: ఏలేటి

హైదరాబాద్,సెప్టెంబర్1(దీపిక న్యూస్ ):

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్టుగా భావిస్తున్న వ్యాఖ్యలు శాసనసభ వేదికగా తీవ్ర దుమారాన్ని రాజేశాయి. సభలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధమైన స్థానంలో ఉన్న స్పీకర్‌పై తాతా మధు వాడిన భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ ఎమ్మెల్యేల తరఫున స్పష్టం చేశారు. ...మిగతా 2 లో...





## అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పోలీసులకు ఆదేశం
- ఉల్లంఘనపై స్పీకర్ చర్యలు తీసుకుంటారు
- రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ

హైదరాబాద్,సెప్టెంబర్7(దీపిక న్యూస్ ):

తెలంగాణ శాసనసభకు వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని రాష్ట్ర పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. ...మిగతా 2 లో...

## మహిళా ఎమ్మెల్యే చీర లాగిన వాళ్లను వదిలిపెట్టం...



- బీఆర్ఎస్ సభ్యులు సభలోకి రాకుండా అడ్డుకోవాలనే కుట్రతో రేవంత్ ప్రభుత్వం ఉందన్న హరీశ్ రావు
- శాసనసభ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని వ్యాఖ్య
- శాసనసభ కౌరవసభలా మారిందని విమర్శ

02

## అసెంబ్లీలో రచ్చ...

### బీజేపీకి అన్నింట్లో రాజకీయాలే కావాలంటూ కోమటిరెడ్డి ధ్వజం

- 22-ఏపై చర్చకు బీజేపీప సభ్యుల పట్టు
- భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు
- బీఆర్ఎస్ తో బీజేపీ కుమ్మక్కయిందన్న కోమటిరెడ్డి




తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన వెంటనే సభలో బీజేపీ సభ్యుల గందరగోళంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించగానే, బీజేపీ ఎమ్మెల్యేలు 22–ఏ నిషిద్ధ భూముల అంశంపై తక్షణమే చర్చ చేపట్టాలని పట్టుబడుతూ ప్లకార్డులతో సభాప్రాంగణంలోకి దూసుకెళ్లారు. స్పీకర్ కల్పించుకుని... ...మిగతా 2 లో...

## భారత చరిత్రలో మహిళలది కీలక పాత్ర...

- దేశాన్ని ముందుకు నడిపిస్తున్నది వారే
- భారత చరిత్రలో మహిళలే అసలైన మార్పునకు మార్గదర్శకులన్న ఓం బిర్లా

భారతదేశ చరిత్ర, వారసత్వంలో మహిళలు ఎల్లప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా నిలుస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

...మిగతా 2 లో...



## మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు సహించం.. డీఎంకేకు సీఎం విజయ్ వార్నింగ్..!

- డీఎంకే ప్రభుత్వంపై సీఎం విజయ్ తీవ్ర అవినీతి ఆరోపణలు
- అసెంబ్లీ సాక్షిగా పాత ఫైళ్లను, కమిషన్ల వివరాలను ప్రస్తావించిన సీఎం

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రతిపక్ష డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇవాళ అసెంబ్లీలో పోలీసు శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, డీఎంకే పాలనలో జరిగిన అవినీతిని, అక్రమాలను ఆధారాలతో సహా బయటపెట్టారు. డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్, ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ సహా పలువురు సీనియర్ నేతలపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ...మిగతా 2 లో...



TGTEL/26/A5513
వార్త దీపిక

# మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు సహించం.. డీఎంకేకు సీఎం విజయ్ వార్నింగ్..!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం విజయ్ మాట్లాడుతూ.. రాజకీయ విమర్శలు సహజమేనని, కానీ మహిళలపై అనుచితమైన, కించపరిచే వ్యాఖ్యలు చేస్తే మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాంటి వ్యాఖ్యలు ఎవరు చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సభలో స్పష్టం చేశారు. డీఎంకేకు ఓటు వేయని ప్రజలను ఆ పార్టీ నేతలు విమర్శించడంపై ఆయన మండిపడ్డారు. ప్రజల తీర్పును గౌరవించకపోవడం వల్లే డీఎంకే నేడు ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని విజయ్ విమర్శించారు. అవినీతి ఆరోపణల గురించి ప్రస్తావిస్తూ, డీఎంకే బండారం మొత్తం అధికారిక రికార్డుల్లో, అసెంబ్లీ లైబ్రరీలో అందుబాటులో ఉందని విజయ్ అన్నారు. 1977 నాటి సర్కారియా కమిషన్ నివేదికను ఆయన ఉటంకించారు. వీరాణం పైప్‌లైన్ ప్రాజెక్ట్‌లో కాంట్రాక్టులు ఇచ్చేందుకు కమీషన్లు డిమాండ్ చేశారని, ఒక నిర్దిష్ట కంపెనీకి అనుకూలంగా వ్యవహరించేందుకు అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ ఆరోపణలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతేగాక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపణలను కూడా విజయ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. పార్టీ ఫండ్ల పేరుతో పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేశారని, కొన్ని లావాదేవీలలో 7.5 నుంచి 10 శాతం వరకు కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి వి. సెంథిల్ బాలాజీ తన అధికారిక హోదాను దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. ఈ అక్రమ లావాదేవీలలో మాజీ మంత్రికి సంబంధించిన అధికారులు, వ్యక్తులు భాగస్వాములుగా ఉన్నారని విజయ్ తెలిపారు. ఈడీ ఆరోపణలకు సంబంధించి ఎంకే స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ పేర్లను కూడా ఆయన ప్రస్తావించారు. అయితే, ఇవి కేవలం ఏజెన్సీ చేసిన ఆరోపణలు మాత్రమేనని, కోర్టులో ఇంకా రుజువు కాలేదని గమనించాలి. డీఎంకే అవినీతికి సంబంధించిన రికార్డులు చాలా ఉన్నాయని, అవన్నీ చదవాలంటే దాదాపు రెండు రోజులు పడుతుందని, అందుకే సభలో కేవలం సారాంశాన్ని మాత్రమే ప్రస్తావిస్తున్నానని విజయ్ చెప్పారు. ఇప్పటికే బహిరంగ రికార్డుల్లో ఉన్న ఆధారాల కోసం డిమాండ్ చేయడం మాని, తమపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని డీఎంకేకు సవాల్ విసిరారు. తాను పదవి కోసమో, అధికారం కోసమో రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడానికే వచ్చానని స్పష్టం చేశారు. సీఎన్ అన్నాదురై, ఎంజీ రామచంద్రన్, ఎన్టీ రామారావు వంటి మహనీయుల వారసత్వాన్ని గుర్తుచేస్తూ, రాజకీయ ప్రత్యర్థులపై ప్రజల అభిమానమే అంతిమంగా గెలుస్తుందని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# అసెంబ్లీలో రచ్చ...

## బీజేపీకి అన్నింట్లో రాజకీయాలే కావాలంటూ కోమటిరెడ్డి ధ్వజం

మొదటిపేజీ తరువాయి

బీఏసీ సమావేశంలో చర్చించి 22-ఏపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అయినప్పటికీ బీజేపీ సభ్యులు తగ్గలేదు. భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలంటూ బీజేపీ సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. మరోవైపు, బీజేపీ సభ్యుల తీరుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “సభలో ఏ అంశంపైనైనా సుదీర్ఘంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే, బీజేపీ నాయకులకు మాత్రం అన్నింట్లో రాజకీయాలే కావాలి” అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. లక్ష కోట్ల మేర భారీ అవినీతి జరిగిందని, దానిపై సీబీఐ విచారణ జరిపించాలని ఏడాది క్రితం లేఖ రాసినా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్‌తో లోపాయికారీగా కుమ్మక్కై విచారణ జరగకుండా బీజేపీ అడ్డుపడుతోందని సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం అవినీతి బయటకు రాకుండా స్వయంగా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలే అడ్డుపడుతున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. మరో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సభకు బీజేపీ సభ్యులు సహకరించాలని విన్నవించారు. ప్రొసీజర్ ప్రకారం సభ నడవాలని అన్నారు. 22-ఏపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

మొదటిపేజీ తరువాయి

శాసనసభ్యులు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యవహారాన్ని స్పీకర్ చూసుకుంటారని, పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఉదయం అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# తాతా మధును బర్తరఫ్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష నేత కేసీఆర్ తక్షణమే దీనిపై సభకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాతా మధు కావాలని మాట్లాడారా లేక ఎవరైనా మాట్లాడించారా అని ప్రశ్నించిన ఏలేటి... ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించిన సదరు ఎమ్మెల్సీని పదవి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని పట్టుబట్టారు. ఇదే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సభలో తీవ్రస్థాయిలో మండిపడుతూ, కేసీఆర్ క్షమాపణలు చెప్పాల్సిందేనని, మధుపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌కు జరిగిన తీవ్ర పరాభవంపై మంత్రి సీతక్క అసెంబ్లీలోనే భావోద్వేగానికి గురై కంటతడి పెట్టగా... స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా తీవ్ర మనస్తాపంతో భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకోవడం సభను కుదిపివేసింది. మరోవైపు 22-ఏ నిషిద్ధ భూముల వివాదంపై ప్రభుత్వాన్ని మహేశ్వర్ రెడ్డి నిలదీశారు. 22-ఏ భూముల్లో జరిగిన అక్రమాలపై స్వయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డే క్షమాపణలు చెప్పాలని, అధికారుల మీద నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ భూకుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు సభలోనే స్పష్టమైన హామీ ఇస్తే తమ నిరసనను విరమిస్తామని స్పష్టం చేశారు. దీనిపై ప్రభుత్వం నేరుగా సమాధానం చెప్పకుండా ఇతర అంశాలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. ‘ధరణి’పై నిజంగానే ఫోరెన్సిక్ ఆడిట్ జరిగిందా అని నిలదీసిన ఆయన... ఒకవేళ జరిగితే ఆ ఆడిట్ నివేదికలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# ఇది దుశ్శాసన సభ...

## మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా?: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిరసన తెలిపినట్లే తాము కూడా నిరసన తెలిపేందుకు యత్నించామని, తాము ఎలాంటి అన్‌పార్లమెంటరీ, నికృష్టమైన భాష మాట్లాడలేదని స్పష్టం చేశారు. గతంలో వైఎస్సార్, కిరణ్‌కుమార్ రెడ్డి కేబినెట్లలో మంత్రులుగా, మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన అత్యంత అనుభవజ్ఞురాళ్లు, సౌమ్యులైన సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు దారుణం అంటూ కేటీఆర్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. “ఒకవైపు రాహుల్ గాంధీ ఢిల్లీలో ‘స్మాష్ ది పాట్రియార్కీ’ అంటూ మహిళా సాధికారతపై గొప్పలు చెప్తారు. కానీ ఇక్కడ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రాకముందే మంత్రులుగా పనిచేసిన సీనియర్ మహిళా నేతల జుట్టు పట్టుకుని, గొంతు పిసికే ప్రయత్నం చేశారు” అని నిలదీశారు. పోలీసులు సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని లాగుతుంటే... కోవ లక్ష్మి అడ్డుకోకపోయి ఉంటే తీవ్ర ప్రమాదం జరిగి ఉండేదని, ఈ ఘటనతో సునీతమ్మ కంటనీరు పెట్టుకోవడం చూస్తే ఇది శాసనసభలా కాకుండా దుశ్శాసన సభలా మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీనియర్ నాయకురాళ్ల పట్ల జరిగిన ఈ దాడి, అనాగరిక ప్రవర్తన వెనుక స్పష్టంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర ఉందే తప్ప మరొకటి కాదని కేటీఆర్ ఆరోపించారు.

# మహిళా ఎమ్మెల్యే చీర లాగిన వాళ్లను వదిలిపెట్టం...

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ శాసనసభ సమావేశాల వేళ తమ పార్టీ ప్రజాప్రతినిధులపై పోలీసులు అత్యంత దురుసుగా వ్యవహరించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభ్యులు ఎవరూ సభలోకి అడుగుపెట్టకుండా అడ్డుకోవాలనే కుట్రతోనే రేవంత్ ప్రభుత్వం ఈ రకమైన అణచివేత చర్యలకు ఒడిగట్టిందని మండిపడ్డారు. ప్రతిపక్షం లేని సభను నడిపించుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తిన ఆయన... అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు నిరసన టీషర్టులు ధరించి పార్లమెంట్‌కు వెళ్లినప్పుడు లేని తప్పు, మేం అసెంబ్లీకి నల్ల టీషర్టులతో వస్తే తప్పవుతుందా? నల్ల టీషర్టులపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగడం నేరమా? ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు లేదా?” అని హరీశ్‌రావు నిలదీశారు. తెలంగాణ శాసనసభ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని, ఇది అసలైన శాసనసభలా కాకుండా కౌరవసభలా మారిందని తీవ్రస్థాయిలో అభివర్ణించారు. మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి, సబితా ఇంద్రారెడ్డి గొంతు నొక్కిన పోలీస్ అధికారులను, అలాగే మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కిందపడేసి హింసించిన ఖాకీలను సప్తసముద్రాల అవతల ఉన్నా వదిలేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఆందోళనలో కేటీఆర్ చేయి, ముఖంపై గాయాలయ్యాయని, కనీసం ఆసుపత్రికి కూడా తరలించకుండా అడ్డుకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులపై జరిగిన ఈ దాడులు, అక్రమ అరెస్టులన్నింటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# భారత చరిత్రలో మహిళలది కీలక పాత్ర...

మొదటిపేజీ తరువాయి

వారి నాయకత్వ పటిమను మరింత బలోపేతం చేసేందుకు సరైన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు ఫరీదాబాద్‌లో జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఆధ్వర్యంలో మహిళా శాసనసభ్యుల కోసం నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ.. “భారతదేశ చరిత్రలో మహిళలు ఎప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి దేశ నిర్మాణం వరకు, రాజ్యాంగ రూపకల్పన నుంచి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడం వరకు వారి పాత్ర ఎంతో విశిష్టమైనది” అని కొనియాడారు. దేశం సంస్థాగత నిర్మాణం, ఆధ్యాత్మిక, మత, సాంస్కృతిక సంప్రదాయాలలో మహిళల సహకారం, గౌరవం, నాయకత్వం ఎన్నటికీ మరువలేనివని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు కేవలం మార్పునకు సంకేతంగా నిలవడమే కాకుండా, వివిధ రంగాలలో అపూర్వమైన విజయాలు సాధిస్తూ, తమ నాయకత్వ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ఓం బిర్లా అన్నారు. వారిలో ఉన్న సహజసిద్ధమైన నాయకత్వ లక్షణాలను గుర్తించి, వాటికి మరింత పదును పెట్టేందుకు తగిన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. “మహిళలకు సాధికారత కల్పించడం, వారి కోసం ఇలాంటి సామర్థ్య పెంపుదల వర్క్‌షాప్‌లు నిర్వహించడం రెండూ అత్యంత ముఖ్యమైన అంశాలు” అని ఆయన నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా, మహిళా శాసనసభ్యుల కోసం ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రాహత్కర్‌ను ఓం బిర్లా ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళా నాయకులలో కొత్త స్ఫూర్తిని నింపుతాయని, ప్రజాసేవలో వారిని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వర్క్‌షాప్ ద్వారా మహిళా ప్రజాప్రతినిధులు కొత్త విషయాలు నేర్చుకుని, తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

## కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ సభ్యులను కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి ఉసిగొల్పి పంపడం వల్లే ఆ పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సభ్యుల హక్కులను కాపాడుతున్న స్పీకర్‌ను ఉద్దేశపూర్వకంగా అవమానించారని విమర్శించారు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో సంయమనం పాటిస్తుందని, దాన్ని తమ చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో సభలను చూశానని, చట్టసభల్లో ఇంత అభ్యంతరకరమైన భాషను ఎప్పుడూ చూడలేదని రేవంత్ అన్నారు. ఇలాంటి వైఖరిని క్షమిస్తూ పోతే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు ఉన్న గౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. మరోవైపు బీజేపీపైనా సీఎం విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో నిర్ణయం తీసుకున్న తర్వాతే బీజేపీ లేవనెత్తిన అంశాలపై చర్చిస్తామని రేవంత్ స్పష్టం చేశారు.

# తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

మొదటిపేజీ తరువాయి

కొడంగల్‌లో 81 వేల ఓట్లు తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సారంపల్లి సేవలు చిరస్మరణీయం రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికులు, పేదల సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు తమ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయని చెప్పారు.

# మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం

మొదటిపేజీ తరువాయి

ఈ పరిణామాలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, కీలక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అత్యవసరంగా భేటీ అయ్యారు. ఆందోళనల సమయంలో స్పీకర్‌ను, పోలీసు యంత్రాంగాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడిన వీడియో ఫుటేజ్‌లను సీఎం స్వయంగా పరిశీలించి, అధికారులను ఆరా తీశారు. శాసనసభ స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేత పట్ల అహంకారపూరితంగా వ్యవహరిస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు ఇందుకు బాధ్యులైన బీఆర్ఎస్ సభ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. సీఎంతో భేటీ అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన దళిత ఎమ్మెల్యేలు... బీఆర్ఎస్‌కు దళితులంటే ఆదినుంచీ చిన్నచూపేనని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళిత స్పీకర్‌ను అవమానించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని... సభ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, తాతా మధు చేసిన వ్యాఖ్యల వీడియోను సీఎం కార్యాలయం విడుదల చేసింది.

# నేడు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

దీపిక న్యూస్

యునెస్కో సెప్టెంబర్ 8వ తేదీని అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం గా ప్రకటించింది. దీనిని నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాము. ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. దీని ముఖ్య ఉద్దేశం అక్షరాస్యతను వ్యక్తులు మరియు సంఘాలకు అందించడం. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా



అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

# అసెంబ్లీలో దుద్దిళ్ల శ్రీపాద రావు సెంట్రల్ హాల్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

దీపిక న్యూస్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మంథని మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు పేరుతో నిర్మించిన దుద్దిళ్ల శ్రీపాద రావు సెంట్రల్ హాల్ ను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రివర్గ సభ్యులు,ఎమ్మెల్సీలు,



TGTEL/26/A5513
వార్త దీపిక

# ఎమ్మెల్యేలపై ప్రభుత్వ నిర్బంధ వైఖరికి నిరసన.

## ప్రజా స్వామ్యమంలో ప్రశ్నించే హక్కు లేదా.

## సంగారెడ్డిలో బిఆర్ఎస్ శ్రేణుల భారీ నిరసన





**సంగారెడ్డి, సెప్టెంబర్ 7, వార్త దీపిక న్యూస్ :**

అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్బంధ వైఖరికి నిరసనగా సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా రాస్తారోకో నిర్వహించారు. అనంతరంబిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. "సీఎం డౌన్ డౌన్ ప్రజా అంటు నినాదాలు చేశారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బిఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. నాయకులను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు



మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనను అసెంబ్లీలో నిలదీస్తారనే భయంతోనే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో జరిగిన వైఫల్యాలను ప్రశ్నించకుండా ఉండేందుకే ప్రభుత్వం నిర్బంధ రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని ఆరోపిస్తూ, ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. పార్లమెంట్‌లో నల్ల టీషర్టులు ధరించి నిరసన వ్యక్తం చేసినప్పుడు తప్పుగా కనిపించని చర్య, తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి నిరసన తెలియజేస్తే ఎందుకు తప్పవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిపక్ష సభ్యులను అడ్డుకోవడం, మహిళా ప్రజాప్రతినిధులతో అనుచితంగా వ్యవహరించడం, పోలీసు బలగాలను ఉపయోగించి నిరసనలను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, చింతా సాయినాథ్, మందుల వరలక్ష్మి, డాక్టర్ శ్రీహరి, మనోహర్ గౌడ్, నాగరాజు గౌడ్, చక్రపాణి, యువజన నాయకులు శ్రవణ్ రెడ్డి, వాజిత్, వేణుగోపాలస్వామి, యువకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా వాణిలో సమస్యలు పరిష్కారించాలి

## బిఆర్ఎస్ నాయకులు సాయికుమార్

**మునిపల్లి, సెప్టెంబర్ 7, వార్త దీపిక న్యూస్ :**

మునిపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ప్రజావాణి కార్యక్రమంలో మండల సర్పంచులు, మండల నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రజావాణిలో ఎంపీడీవో శ్రీనివాస్, డిటి తాసిల్దార్ అందజేశారు. అందజేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలను విస్మరించినందున పరిపాలించే అధికారం కోల్పోయిందని ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రావాలని ముక్తకంఠంతో నినాదిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి శశికుమార్ సర్పంచులు ఇర్ఫాన్, దయానంద్ , రమేష్, రాజు, మల్లేశం, సంగమేశ్వర్, మండల నాయకులు, గడ్డం భాస్కర్, పర్శరాంగౌడ్ , వెంకటేశం, శంకర్, సుధాకర్, కుతబోదిన్, తాటిపల్లి అంజన్న , దుర్గయ్య, బక్కన్న , పాండు, భాగన్న , పోల్కంపల్లి శేఖర్ మునిపల్లి నర్సింలు మేతరి మానయ్య భద్రప్ప, కంకోల్ ఖదీర్, దత్తు, పిల్లోడి సుదర్శన్ సురపాల్గొన్నార, తదితరులు పాల్గొన్నారు.




# సంగారెడ్డి నుండి ఎగిసిన మరో యువ కెరటం

## సంగారెడ్డి గల్లి నుండి రాష్ట్ర అసెంబ్లీ వరకు పోరాటం

**సంగారెడ్డి, సెప్టెంబర్ 7, వార్త దీపిక న్యూస్ :**

గత నెల రోజుల నుండి విద్యార్థుల తరపున, ఫీజు రియంబర్స్మెంట్ కోసం, పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం చేస్తున్న సుదీర్ఘ పోరాటం లో భాగంగా సోమవారం భారతీయ జనతా యువమోర్చా జిల్లా ఆధ్వర్యంలో తన అనుచరులతో కలిసి అసెంబ్లీని ముట్టడించిన జిల్లా భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు బొర్రా ప్రవీణ్ యాదవ్ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులతో పాటు వివిధ అసెంబ్లీల నుండి పల్లె ప్రభు కుమార్ గౌడ్, సాయి పటేల్, తెనుగు సాయి తేజ, సోము అనీల్, రిషి, కార్యకర్తలతో ముట్టడిలో పాల్గొన్నారు.



# అసెంబ్లీ ముట్టడి యత్నం నాయకులు అరెస్టు

**తాండూర్, సెప్టెంబర్ 7, వార్త దీపిక న్యూస్ :**

బీజేపీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాండూర్ సర్ కన్వీనర్ శ్రీకాంత్ బండారిని పోలీసులు అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో పాల్గొనేదుకు వెళ్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం అన్యాయమని కార్యకర్తలు ఆగ్రహం చేశారు.ప్రజాస్వామ్య పరిధిలో నిరసన తెలిపితే,పోలీసులకు అడ్డుకోవడం సరికాదని వారు పేర్కొన్నారు.



# ఆర్టీసీ డిపో అధికారులకు వినతిపత్రం అందజేత





## తోపాజి అనంతకిషన్

**సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :**

ఆర్టీసీ డిపో అభివృద్ధి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిజేఎంయూ యూనియన్ గౌరవ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో డిపో మేనేజర్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ లను కలిసి వినతిపత్రం అందచేసిన తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రెసిడెంట్ మహేందర్, కార్యదర్శి విక్రమ్, రీజనల్ మహిళా కార్యదర్శి స్వరూప, డిపో మహిళా అధ్యక్షులు సక్కుబాయి, సభ్యులు సరిత, అమరమ్మ, సాయన్న, రాములు ప్రభాకర్, అనీల్, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్ మాట్లాడుతూ సంగారెడ్డి డిపోను కార్మికుల పేరుతో బద్నామ్ చేసే విధంగా అధికారులు ప్రవర్తిస్తే ఊరుకోమని అన్నారు. సంగారెడ్డి డిపో లాభాల బాట పడే విధంగా జగ్గారెడ్డి సహకారంతో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి డిపో అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. వెంటనే కార్మికుల, మహిళా కార్మికుల సమస్యలు అన్ని పరిష్కరించి, పాత రూట్లలోనే అన్ని బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని పేర్కొన్నారు.

# గంగ కత్వ కాలువ ఆధునీకరణకు రూ.37.81 కోట్లు

## 3000 ఎకరాలకు సాగు నీరు

**సదాశివపేట, సెప్టెంబర్ 7, వార్త దీపిక న్యూస్ :**

సదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం కాలం లో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు. దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు. గంగ కత్వ ఆయకట్టు రైతులు , స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి మూడు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కాలువ ఆధునీకరణ పనులకోసం నీటి పారుదల శాఖ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ ప్రతిపాదనలకు ఆమోదిస్తూ రూ 37.81 కోట్లు మంజూరు కు పరిపాలన అనుమతులు జారీ చేస్తూ నీటి పారుదలశాఖ జీవో విడుదల చేసింది. గంగ కత్వ కాలువకు నిధులు మంజూరు పై జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మల ఆనందం వ్యక్తం చేశారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది. గంగకత్వ కాలువ కు 33 చెరువుల నుండి ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు చేపడతారు. కాలువ పైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జి ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తు పనులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తుములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చని తెలిపారు.



# స్వాగతం బోర్డు కు శంఖుస్థాపన

**మునిపల్లి, సెప్టెంబర్ 7, వార్త దీపిక న్యూస్ :**

ఎల్లలింగ మహారాజు సిద్ద రామేశ్వరం ఆశ్రమంలో స్వాగతం బోర్డు కు స్వామి వారు సోమవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం స్వాగతం బోర్డు ఏర్పాటు చేసేందుకు దాత గొప్లారం విజయ్ అందిస్తున్నట్లు ఎల్లలింగ ఆశ్రమ సభ్యులు పేర్కొన్నారు. ఈ శంఖుస్థాపన కార్యక్రమంలో మాజి ఎంపిపి. రాజేశ్వర్, విజయ్ కుమార్, శివకుమార్, రఘునందన్, శివకుమార్, మురళి, గ్రామ సర్పంచ్ మల్లేశం, సుధాకర్, సిద్దు, ఎల్లలింగ ఆశ్రమ పూజారి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్ట్ కు నిరసనగా బిఆర్ఎస్ ధర్నా..!

**జహీరాబాద్, సెప్టెంబర్ 7, వార్త దీపిక న్యూస్ :**

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు నల్ల టీ-షర్టులతో హాజరైన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం పట్ల ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల దగాపాలనపై అసెంబ్లీ వేదికగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై చర్చించేందుకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరు సరైంది కాదని, రాజ్యాంగబద్ధంగా ఉన్న ప్రజాప్రతినిధుల పట్ల ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం,సీనియర్ నాయకులు నామా రవికిరణ్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,మహిళా పట్టణ అధ్యక్షురాలు మంజుల ,అనుషమ్మ , పద్మజ, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, నరసింహ రెడ్డి, సంగమేశ్వర,నరసింహ గౌడ్,జె రవికిరణ్ ,పట్టణ కౌన్సిలర్ లు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, మాజి సర్పంచ్ లు, మాజి ఎంపీటీసీ లు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



TGTEL/26/A5513
వార్త దీపిక

# ఎమ్మెల్యేలకు జరిగిన అవమానంపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

**జహీరాబాద్, సెప్టెంబర్ 7, వార్త దీపిక న్యూస్ :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఎమ్మెల్యేల పట్ల జరిగిన అవమానకరమైన వ్యవహారాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనింటి మాణిక్ రావు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, పాల్గొని, అసెంబ్లీలో తమకు జరిగిన అవమానంపై కమిషన్‌కు వివరించారు. ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధుల గౌరవం, హక్కులను కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.



# ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**జహీరాబాద్, సెప్టెంబర్ 7, వార్త దీపిక న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రజలకు 420 హామీలు 6 గ్యారేంటీలు వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి ప్రజల ఓట్లతో గెలిచి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ నేటికీ వెయ్యి రోజులు కావస్తున్న హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజి మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ వినతిపత్రం అందజేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని, హామీలను అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. వెయ్యి రోజులు గడిచినా హామీలు అమలు కాలేదు ప్రజల ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంబీబీఎస్ సీటు సాధించిన కీర్తనకు ఘన సన్మానం

**భవిష్యత్తులో న్యూరాలజిస్ట్‌గా సేవలందిస్తా: విద్యార్థిని కీర్తన...**

**సామాజిక సేవకుడు తులసి పట్వారి...**

**వార్త దీపిక న్యూస్ : ఆర్మూర్ న్యూస్: సెప్టెంబర్ 7**

ఆర్మూర్: ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో ఎంబీబీఎస్ సీటు సాధించిన మోర్తాడ్ వాసి కిషోర్, సుమలత దంపతుల కుమార్తె కీర్తనను ఆర్మూర్ పట్టణానికి చెందిన సామాజిక సేవకులు, జాతీయ అవార్డు గ్రహీత పట్వారి తులసి కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్వారి తులసి కుమార్ కీర్తన నివాసానికి వెళ్లి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూభవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని కీర్తన మాట్లాడుతూ.. ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఎంబీబీఎస్ సీటును ఉచితంగా పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తల్లిదండ్రులు, గురువుల ఆశీర్వాదం, తన కృషి వల్లే ఈ విజయాన్ని సాధించగలిగానని తెలిపారు. భవిష్యత్తులో న్యూరాలజిస్ట్‌గా ఉత్తమ వైద్య సేవలు అందిస్తూ సమాజానికి తన వంతు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, సమాజ సేవలో ముందుంటున్న పట్వారి తులసి కుమార్‌కు కీర్తన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాజేశ్వర్, లక్ష్మీ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాప్రతినిధుల అరెస్టు ప్రజాస్వామ్యంపై దాడే నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**వార్త దీపిక న్యూస్ /కుత్బుల్లాపూర్:**

ప్రజా సమస్యలపై అసెంబ్లీలో నిలదీసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేయడమేనని భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజలచే ఎన్నికైన ప్రజాప్రతినిధులను శాసనసభలోకి వెళ్లకుండా నిరోధించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేలపై దురుసు ప్రవర్తన అమానుషంశాసనసభకు వెళ్తున్న మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు దురుసుగా, అమానుషంగా ప్రవర్తించడం అత్యంత బాధాకరమని శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు ఈ ఘటనపై హైకోర్టు జోక్యం చేసుకుని ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోకూడదని స్పష్టం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు. సభా నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకునే అధికారం కేవలం స్పీకర్‌కే ఉంటుందని, పరిధి దాటి ప్రవర్తించే హక్కు పోలీసులకు లేదని కోర్టు తేల్చిచెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. మహిళా ప్రజాప్రతినిధులపై అమానుషంగా వ్యవహరించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని డీజీపీని హైకోర్టు ఆదేశించడమే ఈ ఘటన తీవ్రతకు నిదర్శనమన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలి పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలను ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, అదుపులోకి తీసుకున్న



ప్రజాప్రతినిధులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

# దుండిగల్ సర్కిల్ ఆఫీస్‌లో ఘనంగా 'వనమహోత్సవం': మొక్కలు నాటిన డిసి ఎస్. వెంకట మణికరన్

**వార్త దీపిక న్యూస్ కుత్బుల్లాపూర్ :**

దుండిగల్ సర్కిల్ పరిధిలో పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా సోమవారం సర్కిల్ ఆఫీస్ ప్రాంగణంలో 'వనమహోత్సవం' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకట మణికరన్ ఆఫీస్ ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భవిష్యత్ తరాల కోసం మొక్కలను సంరక్షించాలిఈ సందర్భంగా డిసి వెంకట మణికరన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఇందులో ఎంతో కీలకమని అన్నారు. మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణ సమతుల్యత మరియు చెట్ల ఆవశ్యకతను సిబ్బందికి, స్థానిక ప్రజలకు వివరించారు. రాబోయే తరాలకు పరిశుభ్రమైన, స్వచ్ఛమైన గాలిని అందించడానికి ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ప్రాంగణంలో మొక్కలు నాటాలని, వాటిని జాగ్రత్తగా సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యు.బి.డి మేనేజర్ రఘువీర్ రెడ్డి,









టి.పి.ఎస్ ముకేష్ సింగ్, ఎ.ఎం.సి లక్ష్మయ్య లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనధికార నిర్మాణాలపై ఉక్కుపాదం మల్లంపేటలో అదనపు అంతస్తుల కూల్చివేత

**వార్త దీపిక న్యూస్ /కుత్బుల్లాపూర్ :**

దుండిగల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అనధికార నిర్మాణాల పై మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా సోమవారం మల్లంపేటలోని సర్వే నంబర్లు 173, 175, 176, 181 లో గల ప్లాట్ నంబర్ 146/పార్ట్ లో నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు. సదరు భవన యజమాని స్టిల్ట్+2 అంతస్తులకు మాత్రమే అనుమతి పొంది, ఎలాంటి నియమావళి పాటించకుండా అదనంగా స్టిల్ట్+3 అనధికారికంగా అంతస్తులు నిర్మిస్తుండటంతో అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఉపేక్షించేది లేదు డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ డిప్యూటీ కమిషనర్ ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకట మణికరణ్ మాట్లాడుతూ మున్సిపల్ అనుమతులకు విరుద్ధంగా, నిబంధనలు అతిక్రమించి




నిర్మించే ఏ భవనాన్నైనా ఉపేక్షించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. పతక్కువ గజాలలో ఉన్న స్థలాల్లో అనుమతి లేకుండా విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ విభాగం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. ఒక




రకమైన అనుమతి తీసుకొని క్షేత్రస్థాయిలో అదనంగా అనధికారిక నిర్మాణాలు చేపట్టే వారిని గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నాం. పరిధిలోని అక్రమ కట్టడాలను ఎప్పటికప్పుడు గుర్తించి డిమాలిషన్లు నిరంతరం కొనసాగిస్తామని



డిసి స్పష్టం చేశారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ముఖేష్ సింగ్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొని అక్రమ నిర్మాణాల తొలగింపును దగ్గరుండి పర్యవేక్షించారు.

# ఎల్పీ మీటింగ్ కూడా కేసీఆర్ ఫాంహౌస్‌లోనే చేస్తారా : మంత్రి సీతక్క

**వార్త దీపిక న్యూస్ : హైదరాబాద్: న్యూస్: సెప్టెంబర్: 07**

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(సోమవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లోమాట్లాడుతూప్రతిపక్ష నేత బయటకు రారని.. ఎల్పీ మీటింగ్ కూడా ఫాంహౌస్‌లోనే చేస్తారా అంటూ ప్రశ్నించారు. రాజకీయ రాద్ధాంతం తప్ప బీజేపీ, బీఆర్ఎస్‌లకు సమస్యలు పట్టవా అని నిలదీశారు. చట్టాలు చేసే పవిత్ర దేవాలయం అసెంబ్లీఅని..సమావేశాలకు రాకుండా బయట నిరసన ఎందుకని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. సభ ప్రారంభం కాగానే బీజేపీ నిరసన దేనికంటూ ఫైర్ అయ్యారు. చర్చిస్తామంటే నిరసన వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షం తెలంగాణలో లేదన్నారు. ప్రతిపక్షాలకు ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉందా అంటూ దుయ్యబట్టారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు డ్రామా కంపెనీలుగా మారాయని మంత్రి విమర్శించారు. ఒకరు అసెంబ్లీ బయట, మరొకరు అసెంబ్లీ లోపల డ్రామా చేస్తున్నారని అన్నారు. వారికి కేవలం రచ్చ, రాజకీయం, ప్రచారం కావాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో నియమాలు పెట్టారని.. నియంతగావ్యవహారించారని వ్యాఖ్యానించారు. వారు పెట్టిన రూల్స్‌ను వారేతుంగలోతొక్కుతున్నారని మండిపడ్డారు. రాజకీయ డ్రామాలు బంద్ చేసి అసెంబ్లీకి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానించారు.




# ప్రజావాణి కార్యక్రమంలో 37 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్

**వార్త దీపిక న్యూస్ : నిజామాబాద్: న్యూస్: సెప్టెంబర్: 07**

నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్.,లి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారంపరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య,ఐ.పి.యస్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు. వివిధ ఫిర్యాదులకుసంబందించిన 37 ఫిర్యాదు లను స్వీకరించారు.





Printed, published & Owned by erlla pavan kumar,